


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

గురువారం 15 మే 2025 5 పేజీలు




## ప్రభుత్వం నోటిఫై చేసిన వరి విత్తనాలనే
# వినియోగించేలా అవగాహన కల్పించాలి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచండి
- వన మహోత్సవానికి అన్ని విధాలుగా సన్నద్ధం కావాలి
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు దిశానిర్దేశం





**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఖరీఫ్ సీజన్ లో రాష్ట్ర ప్రభుత్వం నోటిఫై చేసిన (గుర్తించబడిన) వరి విత్తనాలనే జిల్లా రైతులు వినియోగించేలా క్షేత్రస్థాయిలో వారికి అవగాహన కల్పించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హను మంతు అధికారులకు సూచించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపి డిఓలు, తహసీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు, హౌసింగ్ ఏ.ఈ లు, ఎపిఓలు, సహకార శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సుదీర్ఘ సమీక్ష జరిపారు. ఖరీఫ్ పంటల సాగు ప్రణాళిక, అందు బాటులో ఉన్న ఎరువులు, విత్తన నిల్వలు, లైసెన్సుడ్ సర్వేయర్ల శిక్షణ, రేషన్ (ఆహార భద్రత) కార్డుల పరిశీలన, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతి, వన మహోత్సవం, రాజీవ్ యువశక్తి దరఖాస్తుల పరిశీలన తదితర అంశాల ప్రగతిని కలెక్టర్ ఒక్కో మండలం వారీగా సమీక్షిస్తూ, (మిగతా 2లో)

## 3.17 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం
# రైతుల నుండి సేకరణ



- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్
- తెలంగాణ రాష్ట్రంలో తృతీయ స్థానం
- 90 % కొనుగోలు పూర్తి
- 735 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు
- గతేడాదితో పోలిస్తే జోరుగా కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లాలో 2024-25 రబీ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు జోరుగా కొనసాగుతున్నదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 446 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వార ఇప్పటి వరకు 58655 మంది రైతుల నుండి 735 కోట్ల విలువైన 3.17 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం (మిగతా 2లో)



## పేదవారికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల
# నిర్మాణాలకు ఆర్థిక సహాయం

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**సూర్యలింగంపేట్**

పేద కుటుంబాలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఆర్థిక సహాయం అంద చేస్తుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ఆయన బుదువారం లింగంపేట్ మండలంలోని ముసాపూర్ గ్రామాన్ని సందర్శించి గ్రామంలో జూకంటి అనితకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి మార్కౌట్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ (మిగతా 2లో)

## ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే
# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- కోటి రూపాయలతో బానాపూర్ సబ్ స్టేషన్‌లో ఫీడర్ ఏర్పాటు
- కోటి 40 లక్షలతో ఒంటరి పల్లి నుండి గట్టు మైసమ్మ వరకు సిసి రోడ్డు శంకుస్థాపన
- ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్

**సూర్యలింగంపేట్**

ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ అన్నారు . ఆయన బుధవారం లింగంపేట్ మండలంలోని బాణాపూర్ గ్రామంలో 33/11 కేవి సబ్ స్టేషన్‌లో కోటి రూపాయలు నిధులతో 3.5 యంవిఏ పిటిఆర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రజలకు విద్యుత్ సమస్యలను నివారించడం కోసం ఈ పీటఆర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చుట్టు పక్కల ఉన్న ఎనిమిది గ్రామాలకు లో వోల్టేజ్ సమస్య పూర్తిగా తొలగనుందని పేర్కొన్నారు. అనంతరం ఒంటరిపల్లి నుండి గట్టు మైసమ్మ వరకు కోటి 40 లక్షల (మిగతా 2లో)



## రోడ్డు ప్రమాదంలో
# ఇద్దరు అన్నదమ్ముల దుర్మరణం



**సూర్య ఆర్మూర్ ప్రతినిధి**

ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిది లోని చేపూర్ గ్రామ శివారులో బుధవారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో (మిగతా 2లో)



# డిప్లొమా కోర్సులకు దరఖాస్తులకు ఆహ్వానం

**- వయవృద్ధుల,వికలాంగుల సంక్షేమ అధికారి ప్రమీల**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో దుర్గాబాయి ముఖ్ ప్రభుత్వ మహిళ సాంకేతిక శిక్షణ సంస్థ మధురానగర్, యూసుఫ్గూడ,హైదరాబాద్, పాలిటెక్నిక్ కళాశాలలో పలు డిప్లొమా మూడేండ్ల కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ, అధికారి, (మహిళా, పిల్లల, వికలాంగుల, మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, కామారెడ్డి) శ్రీమతి.ప్రమీల గారు పేర్కొన్నారు. సివిల్ ఇంజనీరింగ్ ( డిఈసి), ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ (డీఈఈఈ), కంప్యూటర్ ఇంజనీరింగ్ (డిసిఎంఈ), ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (డిసిఈసి)లో కోర్సులు చేయడానికి విద్యార్థినిలు దరఖాస్తు చేసుకోవాలని, ఒక్కో కోర్సులో 60 సీట్లు మాత్రమే ఉంటాయని చెప్పారు.



అనాధలకు, పాక్షిక అనాధలకు, పేదవారికి, చెందిన బాలికల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు వారికోసం 70 శాతం సీట్లు కేటాయించినట్లు తెలిపారు. ఒక్కో కోర్సులో 42 సీట్లు వీరికి కేటాయించబడ్డాయని, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం 30 శాతం సీట్లు కేటాయించబడుతాయని ఆమె తెలిపారు. తెలంగాణ పాలిసెట్ పరీక్ష రాయకపోయినా విద్య సంవత్సరం 2024-2025 లో 10 వ తరగతి ఉత్తీర్ణత పొందిన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ నెల 19 లోపు కుల, ఆదాయ సర్టిఫికెట్లు బోనోఫైడ్ సర్టిఫికేట్స్, టీసీ, స్టడీ సర్టిఫికేట్స్, పదవ తరగతి మెమో, అనాధ (అనాధలకు ఆదాయ మరియు కుల పత్రాలు అవసరం లేదు), పాక్షిక అనాధులు వారి తల్లిదండ్రులు డెత్ సర్టిఫికేట్లు జత చేసి బాల రక్ష భవన్, వివేకానంద కాలనీ, ప్రియ టాకీస్ రోడ్, కామారెడ్డి కార్యాలయంలో సమర్పించాలని ఆమె తెలిపారు.

## నిజాయతి చాటిన బాన్సువాడ డిపో సిబ్బంది

**సూర్య -బాన్సువాడ**



బాన్సువాడ నుంచి హైదరాబాద్ కు ఓ ప్రయాణికుడు మంగళవారం రాత్రి బస్సులో వెళ్తున్న క్రమంలో రూ. 50 వేల నగదుతో ఉన్న బ్యాగును మరిచిపోయాడు. ప్రయాణికుడు బాన్సువాడ డిపో మేనేజర్ సరితా దేవికి ఫోన్ చేయడంతో డిఎం వెంటనే స్పంది ంచి బస్సు కండక్టర్ భీమా, డ్రైవర్ రామకృష్ణ కు ఫోన్ చేశారు. బస్సులో గాలించగా బ్యాగు దొరికింది. ఎంజీబీఎస్ లో ప్రయాణికుడికి ఫోన్ చేసి డ్రైవర్, కండక్టర్ బ్యాగ్ ను అప్పగించారు. కండక్టర్, డ్రైవర్లను డిపో మేనేజర్ సరిత దేవి అభినందించారు. అరే బస్ డ్రైవర్ నాకు పంపిన లేదు శాలువా కప్పి సన్మానించారు. తోటి సిబ్బంది, డిపో సిబ్బంది కండక్టర్, డ్రైవర్లకు శాలువా కప్పి సన్మానించి అభినందించారు. నిజాయితీగా పోగొట్టుకున్న నగదు బ్యాగ్ నందించి పలువురి ప్రశంసలు అందుకున్నారు.

## ఆర్మూర్ లో రైతుల ఆందోళన

**- తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్**

**సూర్య ఆర్మూర్ ప్రతినిధి**



ఆర్మూర్ శివారు ఆలూరు రోడ్డు బైపాస్ వద్ద బుధవారం రైతులు ధర్నాకు దిగారు. ఒక్కసారిగా రోడ్డుపైకి వచ్చి నిరసన వ్యక్తం చేశారు. ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యం చేయడం వల్ల నష్టపోయామని ఆగ్రహం వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ కొనుగోలు చేయాలని ఆదేశించినప్పటికీ 20 రోజులుగా కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. వెంటనే ఆర్డీవో, ఎమ్మార్వోలు సంఘటన స్థలానికి రావాలని రోడ్డుపై బైఠాయించారు. దీంతో కొద్దిసేపు రైతులకు పోలీసులకు వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం ఆర్డిఓ రాజా గౌడ్ సంఘటనశాలని పరిశీలించి రైతులతో మాట్లాడారు. సకాలంలో కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ హామీ ఇచ్చారు. దీంతో రైతులు సదిమణి గారు. రైతుల ధర్నాకు బిఆర్ఎస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజేశ్వర్ రెడ్డి, బిజెపి నాయకులు నూతుల శ్రీనివాస్ రెడ్డి తదితరులు మద్దతు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిది చెక్కు పంపిణీ

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని ముస్తా పూర్ గ్రామంలో గురువారం లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును పంపిణీ చేసినట్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ తెలిపారు.



ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశాల మేరకు లింగంపేట్ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ సూచన మేరకు గ్రామంలోని బిట్ల రాజమణికి 13 వేల రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణి చేసామన్నారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ సినియర్ నాయకులు సిద్దు,కాంతరెడ్డి, భరత్, పోచయ్య, భూపతి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ శివకుమార్

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని బొగ్గు గుడిసె సమీపంలో బుధవారం సాయంత్రంనిజాంసాగర్ ఎస్సై శివకుమార్ వాహనాలను తనిఖీ చేశారు.. వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు వాహనాలకు సంబంధించిన సరైన ధ్రువీకరణ పత్రాలను వానంతోపాటు ఉంచుకోవాలన్నారు. వాహనం నడిపేవారు డ్రైవింగ్ లైసెన్సును తప్పకుండా కలిగి ఉండాలని, డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడపవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, వాహనాలను అతివేగంగా నడపవద్దని, ద్విచక్ర వాహనదారులు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్లను తప్పకుండా ధరించాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తో పాటు కానిస్టేబుళ్లు ఉన్నారు.

## మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**సూర్య బోధన్**



నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణం లో బుధవారం ట్రాఫిక్ రూల్స్ పైన ఆటో డ్రైవర్లకు, వాహనాదారులకు పలు సూచనలు చేశారు. మైనర్‌లు ఎట్టి పరిస్థితిలో వాహనాలు నడప కూడదని నడిపినచో చట్టపరమైన చర్య తీసుకుంటామని ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ తెలిపారు. మైనర్‌కి చెందిన వాళ్లు మోటార్ సైకిల్ నడుపుతారో వాళ్ళపైన కఠినమైన చర్య తీసుకుంటామని, వాహన యజమానిపై కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామని తెలిపారు. అలాగే మైనర్ బండి నడిపిన వారికి 25 సంవత్సరాల వరకు లైసెన్స్ రాకుండా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్‌కి తమ పోలీస్ శాఖ తరఫున లెటర్ రాస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, మోటార్ సైకిల్ వాహనదారులు, ట్రాఫిక్ సిఐ, బోధన్ టౌన్ సిఐ వెంకట్ నారాయణ, ఎస్సై గంగా ప్రసాద్ ట్రాఫిక్ కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

## పోచమ్మ మైసమ్మ ఆలయం ముందు షెడ్డు నిర్మాణం

**- 1,50,000 అందించిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నిట్టు కృష్ణమోహన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు పశ్చిమ హౌసింగ్ బోర్డు కాలనీలో గల పోచమ్మ మరియు మైసమ్మ ఆలయం ముందు షెడ్డు నిర్మాణంనకు కామారెడ్డి నిట్టు బ్రదర్స్ తమ మాతృమూర్తి క్రీ.శే. నిట్టు హైమావతి (రిటైర్డ్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు) గారి జ్ఞాపకార్థం విగ్రహ ప్రతిష్టాపన జరిగిన రోజు 2లక్షల రూపాయల విరాళం ప్రకటించడం జరిగింది..ఈరోజు వారి కుమారుడు నిట్టు కృష్ణమోహన్ రావు ( 8వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ ) గారు ఒక లక్షా యాభై వేయిల రూపాయలను ఆలయ కమిటీ ప్రతినిధి చీటీ పాండు రంగారావు కు అందజేయడం జరిగింది.. మిగిలిన యాభై వేయిల రూపాయలను షెడ్డు నిర్మాణం పూర్తయ్యేలోపు అందజేస్తానని నిట్టు కృష్ణమోహన్ రావు కమిటీ ప్రతినిది పాండు రంగారావు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నిట్టు కృష్ణమోహన్ రావు,మంచి రవి, రాజేశ్వర్ రెడ్డి మరియు నర్సింలు మరియు హౌసింగ్ బోర్డు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుడిలా ఎమ్మెల్యే తోట

**సూర్య -బాన్సువాడ**



ఆయన ఓ ప్రజా ప్రతినిధి. హంగు ఆర్భాటం వారి సొంతమని ప్రజల్లో ఓ నానుడి. దానికి విరుద్ధంగా ఓ ఎమ్మెల్యే సామాన్యుడిలా ప్రజలతో మమేకమవుతున్నారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు బుధవారం బాన్సువాడ నియోజకవర్గం నస్రుల్లాబాద్ మండల కేంద్రంలోని సాయి టీ పాయింట్ వద్దతన వాహనం ఆపారు. హోటల్లో కూర్చుని అక్కడున్న వారితో సరదాగా కబుర్లు చెబుతూ కొద్దిసేపు ఉల్లాసంగా గడిపారు. హోటల్లోనే ఉన్న పిడిఎస్యు నాయకులు ఎన్. బాలరాజ్, టి ఎస్ పి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ ఎమ్మెల్యేతో కొద్దిసేపు ముచ్చటించారు. బిచ్కుంద మండల కేంద్రంలో ఆర్టీసీ బస్ డిపో ప్రారంభించాలని విన్నవించారు. ఇక్కడ బస్సు డిపో ప్రారంభించినట్లయితే జుక్కల్ నియోజకవర్గం కు సౌకర్యంగా ఉంటుందని, విద్యార్థులకు సౌలభ్యంగా ఉంటుందని వివరించారు. ఎమ్మెల్యే కూడా సానుకూలంగా స్పందించారు. బస్సు డిపో ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సామాన్యులా చిన్న టీ పాయింట్ లో టీ సేవించి , ప్రతి ఒక్కరినిమర్యాదపూర్వకంగా పలకరించడంతో స్థానికులు హ ర్షం వ్యక్తం చేశారు.

## ఆలయ ఎలక్ట్రిషన్ ను సస్పెండ్ చేసిన దేవాదాయ శాఖ అధికారులు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులో ఉన్న దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయంలో ఎలక్ట్రిషన్ గా పని చేస్తున్న బల్యాల లక్ష్మీనారాయణను సస్పెండ్ చేస్తున్నట్లు ఆలయ కార్య నిర్వాహణాధికారి పద్మ శ్రీధర్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గత నెల 22వ తేదీన ఆలయ హుండీ లెక్కింపులో చేతివాటం ప్రదర్శించి భక్తులు సమర్పించిన డబ్బులను తస్కరించిన ఘటనలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు విచారణ జరిపారని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎలక్ట్రిషన్ లక్ష్మీనారాయణ ను సస్పెండ్ చేస్తున్నట్లు ఆలయ ఈవో పద్మ శ్రీధర్ తెలిపారు.

## లింగుపల్లి శివారులో జంగంపల్లి వాసి మృతి

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని జంగంపల్లి గ్రామానికి చెందిన బెస్త సురేష్ (46) అనే వ్యక్తి దోమకొండ మండలం లింగుపల్లి శివారులో మృతి చెందాడు. బుధవారం లింగుపల్లి శివారులో గుర్తుతెలియని మృతదేహం గ్రామస్తులకు కనిపించడంతో దోమకొండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ స్రవంతి ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతుడు మండలంలోని జంగంపల్లి గ్రామానికి చెందిన సురేష్ గా గుర్తించారు. కాగా సురేష్ గత కొన్ని రోజులుగా మతిస్థిమితం లేక రెండు రోజుల క్రితం ఇంటి నుండి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు దోమకొండ ఎస్సై స్రవంతి తెలిపారు

## నిరుద్యోగుల యువతకు ఉపాధి కోసమే రాజీవ్ యువ వికాస పథకం

**సూర్య- బిక్కనూర్**



నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం కోసమే రాజీవ్ యువ వికాస పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని, డి ఎల్ పి ఓ శ్రీనివాస్ చెప్పారు. బుధవారం రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు పెట్టుకున్న లబ్ధిదారుల వివరాలను బ్యాంకు అధికారులకు అందజేశారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి జూన్ 2వ తేదీ వరకు రుణ మంజూరు పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, కెనరా బ్యాంక్ మేనేజర్ రవికుమార్ ఉన్నారు.

## నేటి నుండి తెలంగాణ ఉమెన్స్ ఫుట్ బాల్ లీగ్

**సూర్య - మోపాల్**

నిజామాబాద్ నగరంలోని కాంతెశ్వర్ మహిళా కళాశాల మైదానములో ఈ నెల 15 నుంచి 22 వరకు 22 వరకు తెలంగాణ ఉమెన్స్ ఫుట్ బాల్ లీగ్ నిర్వహిస్తున్నట్లు టోర్ని చెర్మెన్ రాజేందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో తొలిసారిగా ఫ్లాడ్ లైట్ల వెలుతురులో నిర్వహిస్తున్నట్లు పెర్కన్నారు. ఢీకేఆర్, పీకేఆర్,ఫుట్ బాల్ క్లబ్బులు మెదక్ ఫుట్ బాల్ అసోసియేషన్ జట్టు, కేర్ ఫుట్ బాల్ అకాడమీ, ఎర్రవల్లి ఎఫ్ సీ, జట్లు పాల్గొంటాయని పెర్కన్నారు.

# నలుగురిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

**సూర్య- నవీపేట్**



మద్దేపల్లి శివారులో వ్యవసాయ భూమి చుట్టూ ఫెన్సింగ్ సిమెంట్ కడ్డీలను ధ్వంసం చేసిన వారి పోలీసులు కేసు నమోదు చేశారు. భూమి చుట్టూ ఫెన్సింగ్ సిమెంట్ కడ్డీలను ధ్వంసం చేసి దాడికి పాల్పడినందుకు నలుగురిపై సంబంధిత కేసులతోపాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిన పోలీసులు. మండలంలో గల అబ్బాపూర్ తండాకు చెందిన కాట్రోత్ రవికుమార్ కు మద్దేపల్లి గ్రామ శివారు సర్వే నెం. 193, 194, 189, 195, 199 మొత్తం విస్తీర్ణం 7 ఎకరముల 15 గుంటల వ్యవసాయ భూమి కలదు. ఈ యొక్క భూమి చుట్టూ రవికుమార్ కొద్ది రోజుల క్రితం సిమెంటు కడ్డీలతో కూడిన ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకున్నాడు. కాగా ఈనెల 6వ తేదీన ఎవరు లేని సమయంలో నవీపేట్ కు చెందిన రవిగౌడ్, సాయగౌడ్ మట్టయ్య ఫారం కు చెందిన పరిమి కృష్ణారావు, వెంకటేశ్వరరావు తో పాటు వారి అనుచరులు అక్రమంగా పొలంలోకి చొరబడి పొలం చుట్టూ ఉన్న ఫెన్సింగ్ సిమెంటు కడ్డీలను ధ్వంసం చేశారు. తన భూమిలోకి బలవంతంగా దౌర్జన్యంగా ప్రవేశించడమే కాకుండా నేను వేసిన కంచెను ధ్వంసం చేసి కులం పేరుతో దూషించి, చంపడానికి ప్రయత్నం చేసినారని, వారి వల్ల నాతోపాటు కౌలుదారులకు ప్రాణహాని ఉన్నందున తగిన రక్షణ కల్పించాలని రవికుమార్ పోలీసులను కోరినారు.

# ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యేకు ఊరట

## - ముందస్తు బెయిల్ మంజూరు చేసిన సుప్రీం కోర్టు.

**సూర్య ఆర్మూర్ ప్రతినిధి**

ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి జీవన్ రెడ్డికి సుప్రీం కోర్టులో ఊరట లభించింది. శంకర్ పల్లి భూములకు సంబంధించి రంగారెడ్డి జిల్లా చేవెళ్ల, మోకిల పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల విషయంలో సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే దర్యాప్తుకు సహకరించాలని జీవన్ రెడ్డిని కోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు భయపడేది లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నమోదు చేయించిన అక్రమ కేసులు తిరగ తోడుతుండడమే కాకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తొలి రోజు నుంచే బూటకపు కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటివరకు తనపై 40 కేసులు కొరకు నమోదు చేసి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 70 సంవత్సరాల వృద్ధురాలైన తన తల్లి ఏం తప్పు చేసిందని ఆమెను మానసికంగా హింసిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతల ఒత్తిడి మేరకు ఏ తప్పులు జరగకపోయినా ఆర్మూర్ లోని జీవన్ రెడ్డి మాల్ ను అధికారులు సీజ్ చేశారని ఆవేద వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎవరో ఇచ్చిన



తప్పుడు ఫిర్యాదు పై చేవెళ్ల మోకిల పోలీసు స్టేషన్లో జీవన్ రెడ్డి ఆయన సతీమణి రజిత రెడ్డి ఆయన తల్లి పై కేసులు నమోదైన విషయం జీవితంలో. న్యాయస్థానంపై తనకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం తనపై పెట్టిన కేసులపై న్యాయపోరాటం కొనసాగిస్తానని జీవన్ రెడ్డి పేర్కొన్నారు.

## రైతులను పరామర్శించిన బిజెపి

# రాష్ట్ర నాయకులు డాక్టర్ పైడి ఎల్లారెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అన్నాసాగర్ గ్రామం లో అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను పరామర్శిం చిన రైతు బాంధవుడు డాక్టర్ పైడి ఎల్లారెడ్డి సందర్శించి వారిని ఓదార్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులను ఎలాగైతే నిర్లక్ష్యం చేసిందో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతుల పట్ల అదే నిర్లక్ష్యం చేస్తుంది నష్టపోయిన రైతులకు నష్టపరిహారం మరియు వారికి అండగా నిలవాలని వారు కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. అనంతరంవారు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమేతక్షణమే కొనాలని డిమాండ్ చేశారు. లేదంటే గత ప్రభుత్వాన్ని ఎలాగైతే గద్దె దింపమో ఈ కాంగ్రెస్ ప్రభుత్వాని కూడా అతి త్వరలో గద్దె దింపుతామని ఇకనైనా ఈ ప్రభుత్వం స్పందించి రైతులకు తక్షణమే వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నర్వ తాజా మాజీ సర్పంచ్ రాములు బిజెపి రాష్ట్ర నాయకులు హైమారెడ్డి నాగిరెడ్డిపేట్ మాజీ ఎంపీపీ రాజదాసు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆత్మగౌరవం కోసం ఇందిరమ్మ ఇండ్లు

**సూర్య- బిక్కనూర్**



పేద ప్రజలు ఆత్మగౌరవంతో బతకాలని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రం లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తుందని, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. బుధవారం మండలంలోని బస్వాపూర్ గ్రామంలో లబ్ధిదారుడు కొంకటి ప్రభాకర్ ఇంటికి ముగ్గు పోసి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలను త్వర త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, డి ఎల్ పి ఓ శ్రీనివాస్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, ఎమ్మార్వో శివప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుపతి భీమ్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్, బస్వాపూర్ గ్రామ అధ్యక్షుడు సిద్ధరములు, మాజీ సర్పంచ్ స్వామి,ఎస్ సి సెల్ మండల అధ్యక్షుడు తుడుం జీవన్, ఎల్లం, నాయకులు మల్లేశం,వంక కిరణ్,మిద్దె లోకేష్,బాబు,చందు,రాజేష్ ప్రదీప్ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు

# త్వరితగతిన ఇల్లు నిర్మించుకోవాలి

## - జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ లబ్ధిదారులకు సూచించారు. బుధవారం కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని అడ్లూర్ గ్రామం వార్డ్ నెంబర్ 1 లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మార్కవుట్, ముగ్గు పోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం పేదల కోసం ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 5 లక్షలతో నిర్మించే ఈ పథకం ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలని అన్నారు. అడ్లూర్ గ్రామానికి చెందిన గంధ్ల హేమలత కు ఇందిరమ్మ పథకం క్రింద తనకున్న 575 square feet ల ఇంటి స్థలంలో ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. తన భర్త మరణించాడని, తన ఇద్దరు కొడుకులతో బీడీలు తయారు చేస్తూ పిల్లలను చదివిస్తున్నానని, తనకు ప్రభుత్వం నుండి ఇండ్ల నిర్మాణానికి మంజూరు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. తొలుత భూమి పూజ చేసి మంజూరు ఉత్తర్వులు కలెక్టర్ అందజేశారు. పేద వర్గాల కోసం ప్రభుత్వం ఆసరా కల్పిస్తున్నాదని తెలిపారు. అర్హత ఉన్న వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. తొందరగా ఇంటి నిర్మాణం చేసుకోవాలని, బేస్మెంట్ లెవెల్ వరకు నిర్మించుకున్న తర్వాత ప్రభుత్వం ఒక లక్ష తొలి విడతగా అందిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, హౌసింగ్ పిడి జైపాల్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిధులు మంజూరైన పనులు త్వరిత గతినచేయాలి

## - జిల్లా కలెక్టర్ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జిల్లాలో వివిధ పనులకు పలు నిధుల నుండి మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మంది రంలో పలు ఇంజనీరింగ్, శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక అభివృద్ధి నిధులు, కృషియల్ బ్యాలెన్సింగ్ నిధులు, జిల్లా ఖనిజ నిధులు, జిల్లా ఖనిజ నిధుల వడ్డీ నిధుల ద్వారా మంజూరు కాబడిన పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. అట్టి మంజూరు చేయబడిన పనుల నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయనందున అసహనం వ్యక్తం చేసారు. ఇంజనీరింగ్, శాఖలకు మంజూరు చేసిన నిధులతో ఆయా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అట్టి నిధుల ద్వారా మంజూరి కాబడి క్షేత్ర స్థాయిలో అవసరం లేని పనులు ఏవైనా ఉన్నచో తగు సరియైన కారణాలతో పనుల రద్దుకు ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి రాజారాం, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యువకుడు ప్రాణాలు కాపాడిన పోలీస్ సిబ్బంది

## - మానవత్వం చాటుకున్న రక్షక భటులు

**సూర్య కమ్మర్ పల్లి**





నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండలంలోని చౌట్పల్లి గ్రామానికి చెందిన ముకేశ్ చంద్ర పురాని పేట్ భీంగల్ నుండి తిరిగి అర్ధరాత్రి చౌట్పల్లి గ్రామానికి వస్తుండగా బషీరాబాద్ గ్రామం కాడి చెరువు వద్ద బైక్ అదుపుతప్పి తిరిగి చౌట్పల్లి వస్తుండగా బషీరాబాద్ గ్రామం కాడి చెరువు వద్ద బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన చెట్ల పొదల్లో పడిపోయి స్పృహ కోల్పోవడంతో అతనిని అక్కడికి చేరుకున్న పోలీస్ సిబ్బంది వెంటనే ఆసుపత్రి తీసుకెళ్లి సరైన సమయంలో చికిత్స అందించడంతో ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. కానిస్టేబుల్ సర్దన్ కుమార్ మరియు హెూంగార్డ్ గణపతి లను ముకేశ్ చంద్ర వద్ద ఉన్న ఫోన్ సిగ్నల్ ట్రాప్ చేసి ఎస్ఐ అనిల్ రెడ్డి వెంటనే సిబ్బందికి పంపడంతో అతని ప్రాణాలను కాపాడిన సిబ్బందిని ఎస్ఐ అనిల్ రెడ్డి సహా సిబ్బంది అభినందించారు. ఆపదలో ఉన్నవారు వెంటనే 100 నెంబర్ కు ఫోన్ చేయాలని తక్షణమే స్పందించి సహాయం అందిస్తామని ఎస్ఐ అనిల్ రెడ్డి తెలిపారు..

# మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు

## - జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



2024-25 సంవత్సరంలో కామారెడ్డి జిల్లాలో మహిళా శక్తి కార్యక్రమం లో భాగంగా ప్రతి మహిళా ను కోటీశ్వరురాలు చేయాలని ఉద్దేశ్యంతో (11668) సంఘాలకు గాను 802 కోట్ల రూపాయలు మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజి ద్వారా ఋణాలను అందించినందుకు గాను జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు , DPM (బ్యాంక్ లింకేజి) అదనపు DRDO మరియు DRDO DRDA జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ జ్ఞాపిక తో పాటు ప్రశంసా పత్రాన్ని బుధవారం తన ఛాంబర్ లో అందజేయడం జరిగింది. దీనికి కృషి చేసిన ప్రతి ఒక్క సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అదే విధంగా ఈ సంవత్సరం కూడా వచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని తెలియజేయడం జరిగింది.

# ఎంపీ ను సన్మానించిన మాగి గ్రామస్తులు

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని నర్సింగరావుపల్లి చౌరస్తా వద్ద జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ ను మాగి గ్రామస్తులు శాలువా కప్పి సన్మానించారు. బుధవారం హైదరాబాదు నుండి పిట్లం వైపు వెళ్తున్న ఎంపీ వాహనాన్ని ఆపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకోటి జయప్రదీప్, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ జగన్, చింతకింది శేఖర్, సత్యనారాయణ,పందరి,కటికం సాయిలు,చింతకింది హనుమయ్య మామిళ్ళ సాయిలు లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.


# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలి

**- కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కష్టపడాలి - ప్రతి గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగరాలి**

**-ఎమ్మెల్యే మదన్మోహన్ రావు**

**సూర్య ఎల్లారెడ్డి.**

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామ గ్రామా గ్రామనా కాంగ్రెస్ జెండా ఎగరాలని ఏల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు అన్నారు ,బుధవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గ్రామం, ప్రతి పల్లె, ప్రతి మండలంలో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలకు వివరించాలని అదేవిధంగా పార్టీ కి కార్యకర్తలే పునాది లాంటివారని అందరూ కలిసికట్టుగా పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పీటీసీ కౌన్సిలర్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ




కైవసం చేసుకోవాలని అన్నారు, గత పాలకులు ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని గత పాలకులు పట్టించుకోలేదని తాను ఎమ్మెల్యే గా గెలుపొందిన తరువాత నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో నిర్మాణ దశలో నిలిచిపోయిన బస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రి, మినీ ట్యాంక్ బండ్, గ్రామాలలో సీసీ రోడ్లు, నిర్మించామని అన్నారు, అంతకుముందు ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకుచేసింది ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందని ప్రభుత్వం అందిస్తుదని అంతకుముందు డిసిసి అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల దృష్టికి తీసుకెళ్లి కార్యకర్తలు ఐక్యమత్యంగా ఉండి పార్టీ బలోపేతం కొరకు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అబ్జర్వర్లు సత్యనారాయణ గౌడ్, వేణుగోపాల్ యాదవ్,ఎనిమిది మండలాల అధ్యక్షులు కురుమ సాయిబాబా, పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు రజిత రెడ్డి, గాంధారి మార్కెట్ కమిటీ చైర్మన్ పరమేష్ లు , సొసైటీ వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్ గౌడ్,, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతల శంకర్ నేత , వెల్లుట్ల సంతోష్ కుమార్, ఆశ మొల్ల సాయి బాబా,క్షార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జాన్కంపల్లి కుర్దులో ఇందిరమ్మ లబ్ధిదారులకు నియామక పత్రాలు

**ఎంపీడీవో అతినారపు ప్రకాష్**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని జనకంపల్లి కుర్దు గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారుల ఇండ్లకు భూమీ పూజ చేసి లబ్ధిదారులకు ఎంపీడీవో అతినారపు ప్రకాష్ నియామక పత్రాలు అందజేసారు, అనంతరంయూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంతోష్ నాయక్ మాట్లాడుతూ మారుమూల గ్రామం జనకంపల్లి కుర్దులోని ఉండడానికి ఇల్లు లేని వాళ్లకు



గుర్తించి ఇల్లు మంజూరు అయ్యేటట్లు చేసి వాళ్లకు ఈ రోజు నియామక పత్రాలు ఎంపీడీవో ప్రకాష్ సార్ నియామక పత్రాలు అందించడం ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు పేదవాళ్లకు.తగిన న్యాయం చేసిన ప్రభుత్వానికి ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్ మోహన్ కు మా గ్రామ పంచాయతీ తరపున ప్రత్యేక ధన్యవాదములు. తెలియజేశారు ఈ కార్యక్రమంలోఎంపీడీవో ప్రకాష్ , గ్రామ పంచాయితీ సెక్రటరి శ్రీనివాస్ హౌసింగ్ ఏ ఈ సందీప్, సాయిలు తో పాటు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

# ఆర్మూర్ లో రైతుల ఆందోళన

**- తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్**

**సూర్య ఆర్మూర్ ప్రతినిధి**

ఆర్మూర్ శివారు ఆలూరు రోడ్డు బైపాస్ వద్ద బుధ వారం రైతులు ధర్నాకు దిగారు. ఒక్కసారిగా రోడ్డుపైకి వచ్చి నిరసన వ్యక్తం చేశారు. ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యం చేయడం వల్ల నష్టపోయామని ఆగ్రహం వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ కొనుగోలు చేయాలని ఆదేశించినప్పటికీ 20 రోజు లుగా కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కొనుగోలు చేయడం లేదని ఆరోపిం చారు. వెంటనే ఆర్డీవో, ఎమ్మార్వోలు సంఘటన స్థలానికి రావాలని రోడ్డుపై బైఠాయించారు. దీంతో కొద్దిసేపు రైతులకు పోలీసులకు వాగ్వాదం చోటుచే సుకుంది. అనంతరం ఆర్డిఓ రాజా గౌడ్ సంఘటనశాలని పరిశీలించి రైతు లతో మాట్లాడారు. సకాలంలో కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుం టామని ఆర్డిఓ హామీ ఇచ్చారు. దీంతో రైతులు సదిమణి గారు. రైతుల ధర్నాకు బిఆర్ఎస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజేశ్వర్ రెడ్డి, బిజెపి నాయకులు నూతుల శ్రీనివాస్ రెడ్డి తదితరులు మద్దతు తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయనిది చెక్కు పంపిణీ

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని ముస్థా పూర్ గ్రామంలో గురువారం లబ్ధి దారుడి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును పంపిణీ చేసినట్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ తెలిపారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మద న్మోహన్ రావ్ ఆదేశాల మేరకు లింగంపేట్ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ సూచన మేరకు గ్రామంలోని బిట్ల రాజమణికి 13 వేల రూపాయ ల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణి చేసామన్నారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ సినియర్ నాయకులు సిద్ధు,కాంతరెడ్డి, భరత్, పోచయ్య, భూపతి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ శివకుమార్

**సూర్య నిజాంసాగర్**

మండలంలోని బొగ్గు గుడిసె సమీపంలో బుధవారం సాయంత్రం నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ వాహనాలను తనిఖీ చేశారు.

# మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**సూర్య బోధన్**

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణం లో బుధవారం ట్రాఫిక్ రూల్స్ పైన ఆటో డ్రైవర్లకు, వాహనాదారులకు పలు సూచ నలు చేశారు. మైనర్‌లు ఎట్టి పరిస్థితిలో వాహనాలు నడప కూడదని నడిపినచో చట్టపరమైన చర్య తీసుకుంటామని ట్రాఫి క్ ఏసిపి మస్తాన్ అలీ తెలిపారు. మైనర్‌కి చెందిన వాళ్లు మోటార్ సైకిల్ నడుపుతారో వాళ్ళపైన కఠినమైన చర్య తీసుకుంటామని, వాహన యజమా నిపై కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామని తెలిపారు. అలాగే మైనర్ బండి నడిపిన వారికి 25 సంవత్సరాల వరకు లైసెన్స్ రాకుండా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్‌కి తమ పోలీస్ శాఖ తరపున లెటర్ రాస్తామని తెలిపా రు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, మోటార్ సైకిల్ వాహనదారులు, ట్రాఫిక్ సిఐ, బోధన్ టౌన్ సిఐ వెంకట్ నారాయణ, ఎస్సై గంగా ప్రసాద్ ట్రాఫిక్ కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

# పోచమ్మ మైసమ్మ ఆలయం ముందు షెడ్డు నిర్మాణం

**- 1,50,000 అందించిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నిట్టు కృష్ణమోహన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు పశ్చిమ హౌసింగ్ బోర్డు కాలనీలో గల పోచమ్మ మరియు మైసమ్మ ఆలయం ముందు షెడ్డు నిర్మాణంనకు కామారెడ్డి నిట్టు బ్రదర్స్ తమ మాతృమూర్తి క్రీ.శే. నిట్టు హైమావతి (రిటైర్డ్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు) గారి జ్ఞాపకార్థం విగ్రహ ప్రతిష్టాపన జరిగిన రోజు 2లక్షల రూపాయల విరాళం ప్రకటించడం జరిగింది..ఈరోజు వారి కుమారుడు నిట్టు కృష్ణమోహన్ రావు ( 8వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ ) గారు ఒక లక్షా యాభై వేయిల రూపాయలను ఆలయ కమిటీ ప్రతినిధి చీటీ పాండు రంగారావు కు అందజేయడం జరిగింది.. మిగిలిన యాభై వేయిల రూపాయలను షెడ్డు నిర్మాణం పూర్తయ్యేలోపు అందజేస్తానని నిట్టు కృష్ణమోహన్ రావు కమిటీ ప్రతినిది పాండు రంగారావు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నిట్టు కృష్ణమోహన్ రావు,మంచి రవి, రాజేశ్వర్ రెడ్డి మరియు నర్సింలు మరియు హౌసింగ్ బోర్డు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిజాయతి చాటిన బాన్సువాడ డిపో సిబ్బంది

**సూర్య -బాన్సువాడ**

బాన్సువాడ నుంచి హైదరాబాద్ కు ఓ ప్రయాణికుడు మంగళవారం రాత్రి బస్సులో వెళ్తున్న క్రమంలో రూ. 50 వేల నగదుతో ఉన్న బ్యాగును మరిచిపోయాడు. ప్రయా ణికుడు బాన్సువాడ డిపో మేనేజర్ సరితా దేవికి ఫోన్ చేయడంతో డిఎం వెంటనే స్పంది ంచి బస్సు కండక్టర్ భీమా, డ్రైవర్ రామకృష్ణ కు ఫోన్ చేశారు. బస్సులో గాలించగా బ్యాగు దొరికింది. ఎంజీబీఎస్ లో ప్రయాణికుడికి ఫోన్ చేసి డ్రైవర్, కండక్టర్ బ్యాగ్ ను అప్పగించారు. కండక్టర్, డ్రైవర్లను డిపో మేనేజర్ సరిత దేవి అభినందించారు. అరే బస్ డ్రైవర్ నాకు పంపిన లేదు శాలువా కప్పి సన్మానించారు. తోటి సిబ్బంది, డిపో సిబ్బంది కండక్టర్, డ్రైవర్లకు శాలువా కప్పి సన్మానించి అభినందించారు. నిజాయితీగా పోగొట్టుకున్న నగదు బ్యాగ్ నందించి పలువురి ప్రశంసలు అందుకున్నారు.

# ఆలయ ఎలక్ట్రిషన్ ను సస్పెండ్ చేసిన దేవాదాయ శాఖ అధికారులు

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్ర శివారులో ఉన్న దక్షిణ కాశీగా పిలవ బడే శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయంలో ఎలక్ట్రిషన్ గా పని చేస్తున్న బల్యాల లక్ష్మీనారాయణను సస్పెండ్ చేస్తు న్నట్లు ఆలయ కార్య నిర్వాహణాధికారి పద్మ శ్రీధర్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గత నెల 22వ తేదీన ఆలయ హుండీ లెక్కింపులో చేతివాటం ప్రదర్శించి భక్తులు సమర్పించిన డబ్బులను తస్కరించిన ఘటనలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు విచారణ జరిపారని, ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు ఎలక్ట్రిషన్ లక్ష్మీనారాయణ ను సస్పెండ్ చేస్తున్నట్లు ఆలయ ఈవో పద్మ శ్రీధర్ తెలిపారు.

# లింగుపల్లి శివారులో జంగంపల్లి వాసి మృతి

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని జంగంపల్లి గ్రామానికి చెందిన బెస్త సురేష్ (46) అనే వ్యక్తి దోమకొండ మండలం లింగుపల్లి శివారులో మృతి చెందాడు. బుధవారం లింగుపల్లి శివారులో గుర్తుతెలి యని మృతదేహం గ్రామస్తులకు కనిపించడంతో దోమకొండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ స్రవంతి ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతుడు మండలంలోని జంగంపల్లి గ్రామానికి చెందిన సురేష్ గా గుర్తించారు. కాగా సురేష్ గత కొన్ని రోజులుగా మతిస్థిమితం లేక రెండు రోజుల క్రితం ఇంటి నుండి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు దోమకొండ ఎస్సై స్రవంతి తెలిపారు

# నిరుద్యోగుల యువతకు ఉపాధి కోసమే రాజీవ్ యువ వికాస పథకం

**సూర్య- బిక్కనూర్**

నిరుద్యోగులకు ఉపాధి కల్పిం చడం కోసమే రాజీవ్ యువ వికాస పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని, డి ఎల్ పి ఓ శ్రీనివాస్ చెప్పారు. బుధవారం రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు పెట్టుకున్న లబ్ధిదారుల వివరాలను బ్యాంకు అధికారులకు అందజేశారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి జూన్ 2వ తేదీ వరకు రుణ మంజూరు పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, కెనరా బ్యాంక్ మేనేజర్ రవికుమార్ ఉన్నారు.

# నేటి నుండి తెలంగాణ ఉమెన్స్ ఫుట్ బాల్ లీగ్

**సూర్య - మోపాల్**

నిజామాబాద్ నగరంలోని కాంతేశ్వర్ మహిళా కళాశాల మైదానములో ఈ నెల 15 నుంచి 22 వరకు 22 వరకు తెలంగాణ ఉమెన్స్ ఫుట్ బాల్ లీగ్ నిర్వహిస్తున్నట్లు టోర్ని చెర్మెన్ రాజేందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో తొలిసారిగా ఫ్లాడ్ లైట్ల వెలుతురులో నిర్వహిస్తున్నట్లు పెర్కన్నారు. ఢీకేఆర్, పీకేఆర్,ఫుట్ బాల్ క్లబ్బులు మెదక్ ఫుట్ బాల్ అసోసియేషన్ జట్టు, కేర్ ఫుట్ బాల్ అకాడమీ, ఎర్రవల్లి ఎఫ్ సీ, జట్లు పాల్గొంటాయని పెర్కన్నారు.

# మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**సూర్య బోధన్**

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణం లో బుధవారం ట్రాఫిక్ రూల్స్ పైన ఆటో డ్రైవర్లకు, వాహనాదారులకు పలు సూచ నలు చేశారు. మైనర్‌లు ఎట్టి పరిస్థితిలో వాహనాలు నడప కూడదని నడిపినచో చట్టపరమైన చర్య తీసుకుంటామని ట్రాఫి క్ ఏసిపి మస్తాన్ అలీ తెలిపారు. మైనర్‌కి చెందిన వాళ్లు మోటార్ సైకిల్ నడుపుతారో వాళ్ళపైన కఠినమైన చర్య తీసుకుంటామని, వాహన యజమా నిపై కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామని తెలిపారు. అలాగే మైనర్ బండి నడిపిన వారికి 25 సంవత్సరాల వరకు లైసెన్స్ రాకుండా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్‌కి తమ పోలీస్ శాఖ తరపున లెటర్ రాస్తామని తెలిపా రు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, మోటార్ సైకిల్ వాహనదారులు, ట్రాఫిక్ సిఐ, బోధన్ టౌన్ సిఐ వెంకట్ నారాయణ, ఎస్సై గంగా ప్రసాద్ ట్రాఫిక్ కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.